## ప్రజలకు ఎమ్మెల్యేల దీపావళి శుభాకాంక్షలు



రామంతాపూర్ /కాప్రా : ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. టపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీపావళి వేడుకలను ప్రజలంతా ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నారు.

**మల్కాజిగిరి ప్రజలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి..**



మల్కాజిగిరి : నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి వ్యక్తి, కుటుంబంలో చీకట్లు తొలిగి వెలుగులు వెదజల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## కలెక్టర్ గౌతమ్ శుభాకాంక్షలు



మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 30 : దీపావళి పండుగను ప్రజలు ఆనందోత్సావాలతో జరుపుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ టపాసులు కాల్చాలని పేర్కొన్నారు.

## ఆర్డీవోకు శుభాకాంక్షలు



కీసర, అక్టోబర్ 30 : కీసర నూతన ఆర్డీవోగా పీ. సైదులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. కీసర పీఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్డీవోను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, అక్టోబర్ 30 : ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం మర్రిగూడ శ్మశానవాటికలో రూ. 20లక్షలతో నిర్మించతలపెట్టిన బర్నింగ్ ప్లాట్‌ఫామ్, స్నానపు గదులు, అదేవిధంగా ఓల్డ్ మల్లాపూర్‌లోని పిట్టల బస్తీలో రూ. 5.40 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అన్ని డివిజన్లలో ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు వాసు గౌడ్, కుంటి కృష్ణ, దయాకర్‌రెడ్డి, రవి, శ్రీనివాస్, సంజీవరెడ్డి, అంజిరెడ్డి, రఘు, రాఘవరెడ్డి, నాగరాజు, ఉస్మాన్, శేఖర్, నర్సింగ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

**ఎరుకల బస్తీలో డ్రైనేజీ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.. : ఎమ్మెల్యే**

రామంతాపూర్ : నాచారం డివిజన్ ఎరుకల బస్తీ, రవీంద్రనగర్ కాలనీల్లో డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. బుధవారం 7 లక్షలతో చేపట్టిన భూగర్భడ్రైనేజీ పనులను ఆయన కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. జలమండలి డీజీఎం సతీశ్‌కుమార్, మేనేజర్ సిరాజ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన ఉప్పల్ కురుమ సంఘం నూతన కార్యవర్గం**

ఉప్పల్ కురుమ సంఘం నూతన కమిటీ ప్రతినిధులు బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను గొంగడితో సన్మానించారు. బీరప్పస్వామి గుడి ప్రాంగణంలో కల్యాణ మండపం ఏర్పాటుకు, కురుమల సంక్షేమానికి సహకరిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు, కార్యక్రమంలో వెలుగుట్ట దేవాలయ చైర్మన్ జన్ని రఘు, బాలమణి, మల్లేశ్, కృష్ణయ్య, పెద్ద మల్లేశ్, వెంకటేశ్, కృష్ణ, హనుమంత్, ఏ.శ్రీనివాస్, కే.శ్రీనివాస్, పెంటయ్య, రాకేశ్, మహేశ్, లత, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో ఉప్పల్ కురుమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

## హోమీ జే బాబా ఆశయ సాధనకు కృషి చేద్దాం..



ఏఎస్‌రావు నగర్‌లో డాక్టర్ హోమీ జే బాబా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,అక్టోబర్ 30 : డాక్టర్ హోమీ జే బాబా ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ హోమీ జే బాబా 115వ జయంతిని పురస్కరించుకుని ఏఎస్‌రావు నగర్‌లోని డాక్టర్ హోమీజే బాబా ఫంక్షన్ హాల్ ఆవరణలో ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో శాస్త్ర, సాంకేతికత అభివృద్ధికి డాక్టర్ హోమీ జే బాబా చేసిన కృషి మరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీషాసోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్తరామారావు, ఏఎస్‌రావు నగర్ సొసైటీ ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డీసీ శ్రీనివాస్‌రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 30: సమగ్ర కుటుంబ సర్వేను సక్రమంగా నిర్వహించాలని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఎన్యూమరేటర్లకు సర్వే మార్గదర్శకాలపై డీసీ అవగాహన కల్పించారు. సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. షెడ్యూల్డ్, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. సర్వేను 60 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఎట్టిపరిస్థితులలో తప్పుడు సమాచారం నమోదు చేయవద్దని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ నరసింహారెడ్డి, ఏఎంహెచ్ఓ రజినీ, పీఓ మధుసూదన్, డీఈ ప్రశాంతి, స్వామి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

**నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో..**

మేడ్చల్ కలెక్టరేట్ : ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్లు భాస్కర్‌రెడ్డి, నాగమణి సూచించారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యూమరేటర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశం, అధికారులు రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

**సమగ్ర సర్వేపై అవగాహన**

ఘట్‌కేసర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేపై మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందికి బుధవారం అధికారులు అవగాహన కల్పించారు. చైర్‌పర్సన్ పావని, కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిబ్బంది కుటుంబ సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని చైర్‌పర్సన్ సూచించారు. సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో..**

శామీర్‌పేట : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ అన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేపై బుధవారం సిబ్బందికి అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో సర్వేను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈఈ సునీత, ఆర్ఐ భాస్కర్, ఎస్ఐ రేణుక, సూపర్‌వైజర్లు, ఆర్పీలు, శామీర్‌పేటలో ఎంపీడీవో మమతాభాయి, ఎంపీవో వినుత్న, ఎంపీఎస్‌వో రవీందర్, కార్యదర్శులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల్లో దీపావళి వేడుకలు



మల్లాపూర్ : అన్నపూర్ణకాలనీలోని శ్రీనికేతన్ హైస్కూల్లో విద్యార్థులు దీపాలు వెలిగించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్ నర్సింహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం సెరినిటి పాఠశాలలో విద్యార్థులు 'దీపావళి' అక్షరాకృతిని ప్రదర్శించి టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

## సర్వేపై ఎన్యూమరేటర్లకు శిక్షణ

కాప్రా, అక్టోబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేకు సన్నాహాలు జరుగుతున్నాయి. బుధవారం ఎస్‌రావునగర్ డివిజన్ అణుపురం కమ్యూనిటీ హాల్‌లో సర్వేలో పాల్గొనున్న 286 మంది ఎన్యూమరేటర్లు, 51మంది సూపర్‌వైజర్లకు శిక్షణ నిర్వహించారు. సర్కిల్ డీసీ జగన్, ఈఈ నాగేందర్, పీఓ నాగార్జున్,ఎఎంసీలు,డీఈఈలు పాల్గొన్నారు.







## 'భవన్స్'లో బయోకెమిస్ట్రీ న్యూట్రీషన్‌పై వర్క్‌షాప్



బయోకెమిస్ట్రీ న్యూట్రీషన్ వర్క్‌షాప్‌నకు హాజరైన గ్రాడ్యుయేషన్ విద్యార్థులు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 30: సైనిక్‌పురి భవన్స్ కళాశాలలో బయోకెమిస్ట్రీ న్యూట్రీషన్‌పై బుధవారం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపునకు వివిధ కళాశాలల నుంచి అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోఆర్డినేటర్ డాక్టర్ ఏ. సాయిపద్మ, ఫ్యాకల్టీస్ డాక్టర్. ఎస్. పద్మ, ఎస్ వనిత, మంజుదేవి, కమల, దుర్గా భవానీ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 5వరకు సభ్యత్వ నమోదు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 30 : ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం నాగారం మున్సిపాలిటీలో బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదుపై ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. నవంబర్ 5 వరకు పార్టీ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో బీజేపీ జిల్లా పర్యవేక్షకులు అశోక్, నాయకులు సుదర్శన్‌రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మున్సిపల్, మండల అధ్యక్షులు, ఇన్‌చార్జి పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో దీపావళి సంబురాలు



కీసర, అక్టోబర్ 30: మండలంలోని రాంపల్లిదాయరలోని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం దీపావళిని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు రంగురంగుల దీపాలతో చేతబూని నృత్యం చేశారు.

## వీధిదీపాలు ఏర్పాటు చేయాలి : కార్పొరేటర్



అల్వాల్ కార్యాలయంలో విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 30: వీధి దీపాలు వెలగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కార్యాలయంలో ఎలక్ట్రిసిటీ అధికారులతో కార్పొరేటర్ సమస్యపై చర్చించారు. డివిజన్‌లోని అన్ని కాలనీలను సర్వేచేసి దెబ్బతిన్న వీధి లైట్లను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. డీఈ రఘుపతిరెడ్డి, ప్రసాద్, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో సమస్యలను పరిష్కరించాలి



మున్సిపల్ వార్డు కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న శామీర్‌పేట గ్రామస్తులు

శామీర్‌పేట, అక్టోబర్ 30 : శామీర్‌పేటలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శామీర్‌పేటలోని తూంకుంట మున్సిపాలిటీ వార్డు కార్యాలయంలో బుధవారం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, బస్టాండ్, సబ్ రిజిస్ట్రార్, పోలీస్ స్టేషన్, బ్యాంకులు తదితర ప్రధాన కూడళ్ల వద్ద మల,మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై, కట్టమైసమ్మ ఆలయం వద్ద వీధిదీపాలు ఏర్పాటు చేయాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామస్తులు వెంకటేశ్‌గౌడ్, ఇస్మాయిల్, రాకేశ్, నాగేశ్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్‌కు ఆహ్వానం



రామంతాపూర్, అక్టోబర్ 30 : ఢిల్లీలో ఈనెల 15న నిర్వహించే టీయూజేఏసీ నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలని త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లరాధాకృష్ణ బుధవారం ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీసభ్యులు ప్రతాప్, కోఆర్డినేటర్ విష్ణు, బీజేపీ నాయకులు జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలిక అదృశ్యం

మల్కాజిగిరి, అక్టోబర్ 30: బాలిక అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీల్‌కుమార్ కథనం ప్రకారం.. గౌతంనగర్‌కు చెందిన బాలిక స్థానిక పాఠశాలలో చదువుతున్నది. మంగళవారం ఉదయాన్నే పాఠశాలకు వెళ్లింది. అయితే పన్నెండున్నర గంటల సమయంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని పాఠశాలకు రాలేదని తల్లిదండ్రులకు ఫోన్‌చేసి చెప్పారు. కుటుంబ సభ్యులు ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. దాంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్

మల్లాపూర్, అక్టోబర్ 30 : మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దశల వారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన కాంట్రాక్టర్ రవింద్రప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. స్థానిక నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కనకయ్య, జయమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటెలిజెంట్ సిస్టమ్‌పై అవగాహన పెంచుకోవాలి

- బిట్స్ పిలానీలో 'ఇంటెలిజెంట్ సిస్టమ్-ప్రస్తుత పురోగతి'పై వర్క్‌షాప్




సదస్సులో ప్రసంగిస్తున్న విప్రో, పారికో సీఈవో శ్రీ సుందరరామన్ గణపతిరామన్

జవహర్‌నగర్, అక్టోబర్ 30: విభిన్న రంగాల్లో పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థుల మధ్య సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో 'ఇంటెలిజెంట్ సిస్టమ్' ప్రస్తుత పురోగతిపై బిట్స్ పిలానీ, హైదరాబాద్ క్యాంపస్‌లో బుధవారం రైజ్-2024 మల్టీ డిసిప్లినరీ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్ ఏపీపీసీఎఐఆర్, బిట్స్ పిలానీ ఇన్రియా డీఎస్టీ, ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఫ్రాన్స్ ఇన్రియా ప్రొఫెసర్ డాక్టర్ అంటిట్టా దంచేవియా, హైదరాబాద్ ఐఐటీ కంప్యూటర్ సొసైటీ ప్రొఫెసర్ కె. మాధవకృష్ణ, హైదరాబాద్ సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్ డాక్టర్ ఎం. కృష్ణ విచ్చేసి కినోట్, ప్యానెల్ సెషన్ డెమో, పేపర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ కేఎస్ సోమశేఖర్ ఉత్పాదక నమూనాలు, సైబర్ ఫోరెన్సిక్ రిమోట్ సెన్సింగ్ వంటి అత్యాధునిక అంశాలను వివరించారు. విప్రో పారికో సీఈవో శ్రీ సుందరరామన్ గణపతిరామన్, ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ హైదరాబాద్ సెక్షన్ వైర్ ప్రొఫెసర్ వినిత్ పలువురు ప్రతినిధులు తమ అనుభవాలను వివరించారు. ఇంజినీరింగ్ ఇనిస్టిట్యూట్ ర్యాంకింగ్స్-24లో మొదటి ర్యాంక్‌లో నిలిచిందని గుర్తు చేశారు.

వర్క్‌షాప్‌లో బిట్స్ పిలానీ డైరెక్టర్ సౌమ్యో ముఖర్జీ డీన్ ప్రొఫెసర్ యోగేశ్వరి, అధ్యాపకులు, 200 మంది జాతీయ, అంతర్జాతీయ అకాడమీ ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



ధాన్యం సేకరణపై అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్ 30 : రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. జిల్లాలో వానకాలం ధాన్యం సేకరణపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు 2025 జనవరి నుంచి సన్న బియ్యం పంపిణీ చేయనున్నందున, రైతుల నుంచి క్వింటాల్‌కు రూ.500 బోనస్‌తో సన్న ధాన్యం కొనుగోలు చేస్తున్నదన్నారు. క్రమపద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో సేకరించాలని, ఇతర రాష్ట్రాల ధాన్యాన్ని మన జిల్లాలో కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా వారి ఖాతాలో డబ్బులు జమచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో పౌరసరఫాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, వ్యవసాయ విస్తరణ అధికారి చంద్రకళ, జిల్లా కోపరేటివ్ అధికారి వెంకట్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు, ధాన్యం సేకరణ కేంద్రాల ఇన్‌చార్జిలు, రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

**కీసరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

కీసర : రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి మద్దతు ధర పొందాలని కీసర పీఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కీసర మండల కేంద్రంలో బుధవారం ఖరీఫ్ సీజన్ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ ప్రారంభించి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన వసతి సదుపాయాలను కల్పించామన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా సివిల్ సప్లయ్ కోఆపరేటివ్ మేనేజర్ సుగుణభాయ్, కీసర మండల వ్యవసాయాధికారి మాధవిలత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, డైరెక్టర్‌లు భూపాల్‌రెడ్డి, పోచిరెడ్డి, ధర్మానాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# రాళ్లు కట్‌చేసే బ్లేడ్ తగిలి వ్యక్తికి తీవ్రగాయాలు

- తీవ్ర రక్తస్రావంతో అపస్మారక స్థితిలోకి..
- అత్యవసర చికిత్స అందించి కాపాడిన 108 సిబ్బంది



108లో సిబ్బంది వైద్య చికిత్స అందించడంతో ప్రాణాలతో బయటపడిన రమేశ్

కీసర, అక్టోబర్ 30 : రాళ్లు కట్ చేసే బ్లేడ్ తగలి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఓ వ్యక్తిని 108 సిబ్బంది కాపాడారు. కీసరలో జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కీసర మండలకేంద్రానికి చెందిన రమేశ్(38), మంజుల దంపతులు పరిసర ప్రాంతాల్లో రాళ్లు కొట్టి జీవనం సాగిసున్నారు. బుధవారం పనిలో భాగంగా మధ్యాహ్నం రాళ్లు కట్ చేసే మిషన్‌కు కొత్త బ్లేడ్‌ను అమర్చి పనితీరును పరిశీలిస్తున్నాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా బ్లేడ్ మిషన్ నుంచి విడిపోయి రమేశ్ ఉదరంపై బలంగా తగిలింది. లోతుగా తెగడంపాటు కుడి చేయి కట్ అయి తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే రమేశ్ ఆపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. స్థానికులు గమనించి 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని రక్తమోడుతున్న రమేశ్‌ను అంబులెన్స్‌లోకి ఎక్కించి ప్రెషర్ బ్యాండేజ్‌తో రక్తస్రావాన్ని ఆరికట్టారు. ఆక్సిజన్ సరఫరా చేస్తూ బీపీ పడిపోకుండా ఉండేందుకు గ్లూకోజ్ బాటిల్ ఎక్కిస్తూ 108 ఎమర్జెన్సీ సెంటర్ డాక్టర్ సూచనల మేరకు వైద్యం అందిస్తూ నగరంలోని గాంధీ దవాఖానకు తరలించారు. అత్యవసర సమయం(గోల్డెన్ హవర్)లో రోగికి సమయంలో సరైన వైద్యం అందించి రమేశ్ ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది చిత్రం రవి, ఆంజనేయులును గాంధీ దవాఖాన వైద్యులు అభినందించారు. రమేశ్ కుటుంబ సభ్యులు సైతం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ



ఘట్‌కేసర్, అక్టోబర్ 30 :ఘనపూర్‌లోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో విజిలెన్స్ అవగాహన వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఓఆర్ఆర్ బస్టాప్ నుంచి పవర్‌గ్రిడ్ అధికారులు, సిబ్బంది ప్లకార్డ్స్, బ్యానర్లతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ జీఎం డి.లూసిస్, డీజీఎం ఎంపీఎస్ రెడ్డి, సీఎం కిశోర్, సీహెచ్ సంపత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కీసర బంగారు మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

కీసర, అక్టోబర్ 30 : కీసరలోని బంగారుమైసమ్మ ఆలయ హుండీ లెక్కింపులో రూ.25,720 ఆదాయం వచ్చింది. ఈనెల 27న ఆదివారం బంగారుమైసమ్మ అమ్మవారికి బోనాలు నిర్వహించారు. బుధవారం ఆలయ చైర్మన్ తుడుం యాదగిరి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. మొత్తం అమ్మవారికి రూ.25,720 ఆదాయం వచ్చింది.కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్తిక పూజలకు రావాలని ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆహ్వానం



కీసర, అక్టోబర్ 30; కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే కార్తికమాస పూజలకు రావాలని ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు. కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం నాగలింగంశర్మ, ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి బుధవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటేల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్, మేడ్చల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి నవంబర్ 2 నుంచి డిసెంబర్ 1 వరకు నిర్వహించే కార్తిక వేడుకలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.